# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

శుక్రవారం 29 మార్చి 2024

పేజీలు : 8


## ప్రశాంతంగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్

### కొడంగల్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న సీఎం రేవంత్‌రెడ్డి



కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 28): మహ బూబ్‌నగర్ స్థానిక సంస్థల శాసన మండలి ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. గురువారం కొడంగల్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో కొడంగల్ నియోజకవర్గంలోని దౌల్తా బాద్, బొంరాస్‌పేట్, కొడంగల్ మండలాల పరిధిలో 56 మంది ఓటర్లలో ముగ్గురు జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, 40 మంది మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, 12 మంది మున్సిపల్ కౌన్సిలర్‌లతో పాటు పట్టణ స్థానిక సంస్థల ఎక్స్ అఫీషియో సభ్యులైన కొడంగల్ ఎమ్మెల్యే, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ప్రక్రియను ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు సుధీర్‌బాబు, వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి, పరిగి డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి, కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్ఐ భరత్‌రెడ్డి సందర్శించి పరిశీలించారు.

## నా ప్రతీ కష్టంలో కొడంగల్ ప్రజలు అండగా నిలిచారు

- నేనెక్కడున్నా నా మనసు కొడంగల్ ప్రజల మీదే
- గత పాలకుల నిర్లక్ష్యంతో పరిశ్రమలు రాలేదు
- త్వరలో కొడంగల్ ప్రాంతానికి సిమెంట్ పరిశ్రమలు
- కొడంగల్ ప్రాంత అభివృద్ధికి పార్టీలకతీతంగా సహకరించాలి
- ఏప్రిల్ 6న తుక్కుగూడలో జరిగే బహిరంగ సభకు భారీగా తరలి రావాలి
- పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డికి భారీ మెజార్టీ ఇవ్వాలి
- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి



కొడంగల్‌లో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 28): నా ప్రతీ కష్టంలో కొడంగల్ ప్రజలు అండగా నిలిచారి, నేనెక్కడున్న నా మనసు కొడంగల్ ప్రజల మీదే ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ఓటు వేసేందుకు కొడంగల్‌కు వచ్చిన సీఎం స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులతో సమా వేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో పరిశ్రమలు రాలేదని, త్వరలో ఈ ప్రాంతానికి సిమెంట్ ఫ్యాక్టరీలు రాబో తున్నాయని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటు జరిగితే ఈ ప్రాంతంలో భూముల విలువలు పెరుగుతాయని, భూ సేకరణకు సహకరిస్తే పరి శ్రమల ఏర్పాటు సులభతరం అవు తుందన్నారు. మిగతా 3లో

## బస్‌స్టాండ్ తొలగింపుపై స్థానికులు ఆందోళన...




మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 28)ః మణికొండ మున్సిపల్‌లోని మణికొండ క్వార్టర్స్ వద్ద బస్‌స్టాప్‌ని గురువారం తొలగించారు. బస్‌స్టాప్ వెనకాల బిల్డింగ్ రహదారికి ఇబ్బంది అవుతుండంతో ప్రజలకు ఉపయోగపడే బస్‌స్టాప్ షెడ్డుని కూల్చివేశారు. ఈ సందర్భంగా స్థానికులు అడగడంతో మున్సిపల్ నుండి పర్మిషన్ తీసుకున్నామని, బిల్డింగ్ రహదారికి ఇబ్బందిగా మారిందని సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ఎండకు ప్రజలకు ఉపయోగపడే బస్టాప్‌ని తొలగించడం అందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## షాద్‌నగర్‌లో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్

- షాద్‌నగర్‌లో 100 శాతం ఓటింగ్ నమోదు
- క్యాంపుల నుంచి నేరుగా పోలింగ్ కేంద్రానికి
- పోలింగ్ కేంద్రం వద్ద పోలీసుల భారీ బందోబస్తు
- ఓటు హక్కును వినియోగించుకున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మార్చి 28) : షాద్‌నగర్‌లో మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల శాసన మండలి ఉప ఎన్నిక పోలింగ్ ప్రశాంతగా కొనసాగింది. మిగతా 2లో



## పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

### ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగి బ్యాలెట్ ఓటును వినియోగించుకోవాలి : మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 28)ః లోక్ సభ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ గౌతం పోట్రూ సంబంధిత అధికారులను ఆదేశించారు. మిగతా 3లో

## చేవెళ్ల నియోజక వర్గ ప్రాంతం దీపం చుట్టిన చీకటి లాంటిది

- బీజేపీ పార్లమెంటు అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- చేవెళ్ల అభివృద్ధి ఎవరితో అవుతుందో ప్రజలు గమనిస్తున్నారు
- ఎంపీగా వున్నప్పుడు వేల కోట్లు నిధులు తెచ్చాము 111జీ ఎత్తివేతకు కోసం కృసిచేశాం
- చేవెళ్ల హైదరాబాదుకు ఆనుకున్నా అనుకున్న స్థాయిలో అభివృద్ధి లేదు
- బీజాపూర్ రహదారి కోసం వేల కోట్ల నిధులు తీసుకొచ్చాం
- ఇప్పటికీ తాండూరు లాంటి ప్రారంతలో పాఠశాలలు అధ్వానంగా వున్నాయి
- చేవెళ్ల ప్రజలకు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కొండంత అండ కాటేపల్లి వెంకటరమనా రెడ్డి
- సీఎం రేవంత్‌రెడ్డి పతనం చేవెళ్ల నుండే ప్రారంభం కాబోతుంది
- చేవెళ్లలో బీజేపీ మూడు లక్షల మెజార్టీతో విజయం సాధించ బోతుంది కాటేపల్లి





శంషాబాద్, మేజర్‌న్యూస్ (మార్చ్ 28) : చేవెళ్ల పార్లమెంటు భారతీయ జనతాపార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి శంషాబాద్ మండల పరిధిలోని గురువారం అమ్మపల్లి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమం నిర్వహించి ప్రజా ఆశీర్వాద యాత్ర ప్రారంభించారు. మిగతా 2లో

# స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన బిఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదు

**- స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులదే ఘన విజయం - ఎంపిటిసిలంతా పార్టీలకతీతంగా ఎమ్మెల్సీగా మన్నె జీవన్‌రెడ్డి గెలుపుకే మొగ్గుచూపారు - మాడ్గుల జడ్‌పిటిసి, ఎంపిటిసిలతో కలిసి ధీమా వ్యక్తం చేసిన కొల్కులపల్లి ఎంపిటిసి భట్టు కిషన్‌రెడ్డి**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 28): ప్రత్యక్ష ఎన్నికల్లో ప్రజలచేత ఎన్నికైన ఎంపిటిసిలకు గడిచిన 10యేండ్ల కాలంగా ఎలాంటి నిధులు, విధులు కేటాయించక ఉత్సవ విగ్రహాలుగా మార్చిన బిఆర్ఎస్‌కు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపిటిసిలు, ప్రజలచే తగిన గుణపాఠం తప్పదని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు , కొల్కులపల్లి ఎంపిటిసి సభ్యులు భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు పార్టీలకతీతంగా కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డి గెలుపుకే మొగ్గుచూపినట్లు ఆయన పేర్కొన్నారు. మాడ్గుల జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, ఎంపిపి గౌరవరం పద్మారెడ్డి, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాడ్గుల ఎంపిటిసి కొత్త పాండుగౌడ్, ఎంపిటిసిలు పులికంటి లక్ష్మిలక్ష్మయ్య, పోలె కృష్ణమ్మగాలయ్య, నేనావత్ భారతిగోపినాయక్, పాలకూర్ల నారమ్మబాల్‌రాజ్‌గౌడ్‌లతో కలిసి ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ గత పాలకుల నియంత విధానాలతో విసుగుచెందిన ప్రజలతో పాటు ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలు నేటి శాసనమండలి ఎన్నికతో పాటు రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థులే భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ప్రజాసంక్షేమం కనుమరుగైంద ని, నేడు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజాపాలనకు అన్నివర్గాలు జేజేలు పలుకుతున్నట్లు కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## చెత్తను జిహెచ్‌ఎంసి చెత్త రిక్షాల్లోనే వేయాలి : చంద్ర రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ప్రతి ఒక్కరూ ఇంట్లో పేరుకుపోయిన చెత్తాచెదారని నిత్యం శుభ్రం చేసుకుంటూ రోజు ఇంటి ముందుకు వచ్చే జిహెచ్‌ఎంసి చెత్త రిక్షాల్లో మాత్రమే వేయాలని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రా రెడ్డి అన్నారు. గురువారం జిహెచ్‌ఎంసి పారిశుద్ధ కార్మికులతో కలిసి బస్తీలోని గల్లి గల్లి లో పర్యటిస్తూ పరిసరాల పరిశుభ్రత పై బస్తివాసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో చెత్తను వేయడం ద్వారా పరిసరాలు అపరిశుభ్రంగా మారి క్రిమి కీటకాలు, దోమలు వృాఎద్ధి చెంది ప్రజలు రోగాల బారిన పడే ఆస్కారం ఉందన్నార . ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుని నిత్యం పేరుకుపోయే చెత్తను చెత్త రిక్షాల్లో వేయడం అలవాటు చేసుకొని ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆనందంగా జీవించాలన్నారు. కార్యక్రమంలో బస్తీ ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి , కోశాధికారి నరసింహులు ముదిరాజ్ .ధర్మారావు కనకా రెడ్డి .కేశవులు. రాములు. ఫ్లంబర్ యాదగిరి, పాపిరెడ్డి నగర్ ఎస్ ఎల్ ఎఫ్ అధ్యక్షురాలు వి శోభారాణి, నల్ల పోచమ్మ ఎస్ ఎల్ ఎఫ్ అధ్యక్షురాలు టి పద్మ , జై హనుమాన్ ఎస్ ఎల్ ఎఫ్ అధ్యక్షురాలు రేణుక , కార్యదర్శులు వెంకటలక్ష్మి , లక్ష్మి , సంధ్య కోశాధికారి సౌజన్య ,ఆర్పీలు రాణి స్వర్ణలత, స్వాతి, శానిటేషన్ ఎస్ఎఫ్ఐ రాములు , లోకేష్ ,, నరసింహ స్లీపర్స్ అలివేలు , వెంకటరమణ, బిందు , అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్






షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మార్చి 28) : షాద్‌నగర్‌లో మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల శాసన మండలి ఉప ఎన్నిక పోలింగ్ ప్రశాంతగా కొనసాగింది. గురువారం షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఫరూక్‌నగర్, కేశంపేట, కొందుర్గు, చౌదరిగూడెం మండలాలతో పాటు కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలోని ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాల స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు మొత్తం ఓటర్లు 171 మంది షాద్‌నగర్ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తమతమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఉదయం 8గంటల నుండి ప్రారంభమైన స్థానిక సంస్థల ఉప ఎన్నిక పోలింగ్ మధ్యాహ్నం 12 గంటల వరకు 80 శాతం వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. కాగా మధ్యాహ్నం 2గంటల వరకు 100 శాతం పోలింగ్ నమోదైనట్లు ఫరూక్‌నగర్ మండల తహశీల్దార్ పార్థసారతి తెలిపారు. వీరిలో మహిళా ఓటర్లు 94 మంది ఉండగా పురుషులు 75 మంది తమ ఓటు హక్కును వినియోగించున్నారు. మొత్తం 171 మంది తమ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా వ్యాప్తంగా జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్‌లు మొత్తం కలిపి 1,439 మంది ఓటర్లు ఉన్నారు. ఈ ఉప ఎన్నికకు సంబంధించి ఏప్రిల్ 2న ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు.

– క్యాంపుల నుంచి నేరుగా పోలింగ్ కేంద్రానికి

మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల శాసన మండలి స్థానాన్ని ఎలాగైనా కైవసం చేసుకోవాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ నుండి పారిశ్రామిక వేత్త జీవన్‌రెడ్డి పోటీలో ఉండగా సిట్టింగ్ స్థానాన్ని ఎలాగైనా కైవసం చేసుకోవాలని బీఆర్ఎస్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జడ్పీ మాజీ చైర్మన్ నాగరకుంట నవీన్‌రెడ్డి కుమార్‌ని బరిలో నిలిపింది. స్వతంత్ర అభ్యర్థిగా సుదర్శన్‌గౌడ్ బరిలో ఉన్నారు. ఓటర్లను ఎలాగైనా కాపాడుకోవాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఓటర్లను గోవాతో పాటు ఇతర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన క్యాంపులకు తరలించారు. గురువారం పోలింగ్ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఉదయం నేరుగా వారివారి ఓటర్లను ప్రత్యేక బస్సుల్లో పోలింగ్ కేంద్రానికి తీసుకువచ్చారు. దీంతో పోలింగ్ కేంద్రంలోకి వెళ్లి ఓటర్లు తమతమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, ప్రతాప్‌రెడ్డిలు ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఉండి ఎన్నిక ప్రక్రియను సమీక్షించారు. సంఖ్యా పరంగా బీఆర్ఎస్ పార్టీకి మెజారిటీ ఉన్నా మారిన రాజకీయ పరిణామాల క్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ సరళిని బట్టి గెలుపుపై కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.



– పోలింగ్ కేంద్రం వద్ద పోలీసుల భారీ బందోబస్తు

శాసన మండలి ఉప ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం పోలింగ్ కేంద్రం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి నేతృత్వంలో షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రం వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. 7 మంది సీఐలు, 20 మంది ఎస్ఐలు, ఏఎస్ఐలు, 103 మంది కానిస్టేబుల్‌లు, సీఆర్‌పీఎఫ్ జవాన్లు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తును ఏర్పాటు చేశారు.



# చేవెళ్ల నియోజక వర్గ ప్రాంతం దీపం చుట్టిన చీకటి లాంటిది

***మొదటిపేజీ తరువాయి...*** ఈ కార్యక్రమంలో బీజేపీ కామారెడ్డి ఎమ్యెల్యే కాటేపల్లి వెంకటరమనా రెడ్డి, అందెల శ్రీరాములు యాదవ్, తోకల శ్రీనివాస్‌రెడ్డి, కేఎస్ రత్నం, బీజేపీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్, ప్రేంరాజ్ యాదవ్, చేవెళ్ల పార్లమెంటు కన్వీనర్ మల్లారెడ్డి, ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ఈ యాత్ర శంషాబాద్ మండల పరిధిలోని అమ్మపల్లి, నర్కూడ, మల్కారం, రామాంజాపూర్ మీదుగా షాబాద్ బయలు దేరింది. ఈ సందర్భంగా నర్కూడ గ్రామంలో ప్రజలతో మమేకమై సమస్యలపై అడిగి తెలుసుకుంటు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రజలనుద్దేశించి మాట్లాడుతు... శ్రీరామచంద్రుని ఆశీర్వదంతో ప్రజల కోసం ప్రజా ఆశీర్వాద యాద్రను ప్రారంభిస్తున్నాం ప్రజల ఆశీర్వాదం నాకుందని అనుకుంటున్నాను ఈ యాత్రలో చేవెళ్ల ప్రజలందరితో కలిసి వారి సమస్యలు తెలుసుకుని ప్రతీ ఒక్కరితో కలుస్తాం. చేవెళ్ల ప్రజలు చైతన్యవంతులు ఇక్కడి అభివృద్ధిని గమనిస్తున్నారు గతంలో ఎంపీగా వున్నప్పుడు వేలకోట్ల నిధులు ఈ ప్రాంతం అభివృద్ధి తెచ్చామన్నారు. ప్రత్యేకంగా బీజాపూర్ జాతీయ రహదారి కోసం ప్రత్యేకమైన చొరవతో నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో 111జీఓ ఎత్తివేత కోసం ఎంతో ప్రయత్నం చేశామన్నారు. ఈ ప్రాంతలో ఎత్తయిైన మెట్ట ప్రారంతం ఇక్కడ రైతుల కోసం సాగునీరు ఎందక పోవడం దురదృష్టకరం ఇక్కడ రైతుల కోసం ప్రత్యేకమైన బోర్డు ఏర్పటు చేయాలి కేంద్రం నుండి ప్రత్యేకమైన మద్దత్తు ధను అందించేవదంగా చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభూత్వం ఇక్కడ రైతుల పట్ల బోనస్ ప్రకటించాలన్నారు. తాండూరులో కూడ ఎన్నొ సమస్యలున్నాయి ప్రభూత్వ పాఠశాలలు మరీ అద్వానంగా వున్నాయన్నారు. ప్రత్యేకంగా చెప్పాలంటే చేవెళ్ల ఒక దీపం చుట్టిన చీకటి లాంటిదని చెప్పాలన్నారు ఎందుకంటే హైదరాబాద్ లాంటి మహా నగరం చుట్టూ వున్న అభివృద్ధి అంత స్థాయిలో లేదన్నారు. ఈ ప్రభూత్వాలకు చేతగాకనా చైతన్యంలేకనా ఈ ప్రాంతాన్ని ఇంత నిర్లక్ష్యానికి గురిచేస్తున్నారన్నారు. ప్రక్కనే గండిపేట్–హిమాయత్ సాగ ర్ లాంటి జలాశయాలున్న త్రాగడానికి నీళ్లుండవు ఇప్పుడు కాంగ్రేస్ ప్రభూత్వం తపుపదారిలో పోతుదనుకుంటున్న సరియైన దారిలో నడవాలని సూచించారు. తెలంగాణకు ఇంత అప్పులో వున్నా ప్రధాని నరేంద్ర మోదీ 9వేల కోట్లు ఇచ్చి ఆదుకున్నారన్నారు. అదే స్ఫూర్తితో ఇక్కడి ప్రభూత్వం ఎన్నికల రాజకీయ్యాలు ప్రక్కనబెట్టి ఇక్కడున్న సమస్యలను పరిష్కరించాలని మేము కోరుతున్నాం. ఎన్నికలకు సంబందం లేకుండ 9 వందల గ్రామాలు తిరిగాం ఇక్కడ మాకు కాంగ్రేస్ పార్టీనే ప్రధాన ప్రత్యర్థి ప్రజలు నన్ను లక్షల మెజార్టీతో గెలిపిస్తారన్నారు. కామారెడ్డి ఎమ్యేల్యే కాటెపల్లి వెంకటరమణా రెడ్డి మాట్లాడుతు... దేవుడి ఆశీర్వాదంతో మెదలు పెట్టిన ఈ యాత్ర విజయవంతంగా కొనసాగుతుంది కొండా విశ్వేశ్వర్‌రెడ్డి లాంటి నాయకులుంటే ఇక్కడి ప్రజలకు కొండంత అండ అని అంటానన్నారు. నాయకులందరిలో అతి సౌమ్యుడు మచ్చలేని నాయకులు శ్రీమంతుడైనా అతి సామాన్యులతో ఎక్కువ సంభందమున్న నాయకులన్నారు. చేవెళ్ల సార్లమెంటులోని ఏడు నియోజకవర్గాలో అందరికి ఆయన గురించి తెలుసన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎంఎంటీఎస్ అంటారు, విధివిధానాలులేని కార్పోరేషన్లు అంటారు. ఆయన పాలనేటో ఇప్పటివరకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను నిలబెట్లుకోలేక పోతున్నారన్నారు. నేడు బీజేపీ 15 స్థానాల్లో విజయం స్దాంచడం ఖాయమని తెలిసింది అందుకే ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి జంపింగులకు గాలాలు వేస్తున్నారన్నారు. మెన్న ఎన్నికలో రేవంత్‌రెడ్డి గెలుపు కాదు అది కేసీఆర్‌పైవున్న అసహనమన్నారు. ఇప్పుడు కాంగ్రేస్‌ని గెలువమనండి చూదామన్నారు. కేసీఆర్ అన్ని బంధులుబెట్టి ఎట్ల బంధైందో రేవంత్‌రెడ్డి కూడా రాజకీయ నిర్ద్యుగుకోసం కార్పోరేసన్లు పెట్టీ కుర్చీలు కూడా లేని స్తితికి వస్తారన్నారు. చేవెళ్లలో కచ్చితంగా బీజేపీ విజయం సాదించబోతుంది ముఖ్మంత్రి రేవంత్‌రెడ్డి ఓటమి ఇక్కడి నుండే మోదలౌతుందన్నారు. ప్రజలందరు కూడా కోండవైపే చూస్తున్నారు అందరు బీజేపీ కమలం పువ్వు గుర్తుపై ఓటేసి నేంద్రమోదీ, కొండ విశ్వేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా స్థాయి నాయకలు మండల స్థాయి నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీగా పాల్గొని యాత్రను కొనసాగించారు.

# పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతం పోట్రూ

**మొదటిపేజీ తరువాయి...**

గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా అధికారుల సమావేశంలో కలెక్టర్ గౌతం మాట్లాడుతూ.... లోక్ సభ ఎన్నికల నిర్వహణలో విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తప్పని సరిగా పోస్టల్ బ్యాలెట్ ఫారం 12ని వినియోగించుకోవాలన్నారు. ఇందుకు గాను సీఈఓ కార్యాలయపు వెబ్ సైట్ లోని పోస్టల్ బ్యాలెట్ కు సంబందించిన వివరాల ను ఎన్.ఐ.సి ద్వారా పొందుపరిచి, పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ క్రమంలో ప్రతి జిల్లా అధికారి తమ కార్యాలయ సిబ్బంది తో సహా తమ వివరాలను పొందు పరిచే బాధ్యత కార్యాలయ అధికారి, నోడల్ అధికారిదేనని కలెక్టర్ స్పష్టం చేసారు. మే 6 వరకు పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులు తీసుకుంటామన్నారు.పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఎన్నికల రోజున విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి, ఈ ప్రక్రియలో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి, పోలీస్ సిబ్బందికి, సర్వీస్ ఓటర్లకు ఫారం 12 అందించి, దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లో ఓటు వేసే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి వచ్చే ఇతర జిల్లా, ప్రాంత సిబ్బందికి ఒక రోజు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజురు చేస్తారన్నారు. ఓటర్లను గుర్తించడం వారికి ఫారం 12 అందించి జిల్లాలో అత్యధికంగా ఓటింగ్ శాతం పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# అనురాగ్ విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంకు 500 డాలర్ల ఐఈఈఈ రోబోటిక్స్ అండ్ ఆటోమేషన్ సొసైటీ స్టార్టప్ గ్రాంట్



ఘట్కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 28):ఘట్కేసర్ మండల లోని వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ విశ్వవిద్యాలయం యొక్క మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలోని ఐఈఈఈరోబోటిక్స్ & ఆటోమేషన్ మరియు నానోటెక్నాలజీ కౌన్సిల్" $ 500 డాలర్ల ఐఈఈఈ రోబోటిక్స్ & ఆటోమేషన్ సొసైటీ స్టార్టప్ గ్రాంట్‌ను అందుకుంది. ఐఈఈఈ రోబోటిక్స్ %డ% ఆటోమేషన్ మరియు నానోటెక్నాలజీ కౌన్సిల్ స్టూడెంట్స్ చైర్-స్వాతి, వైస్ చైర్-చరణ్, సెక్రటరీ-ప్రజ్వల్, ట్రెజరర్-భవాని, వెబ్‌మాస్టర్- సుష్మిత మరియు ఫ్యాకల్టీ అడ్వైజర్ డా. సిద్దాని జష్ కుమార్ లను డీన్ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ డా.వి. విజయ్ కుమార్, మెకానికల్ విభాగాధిపతి ప్రొఫెసర్ కె. శ్రీనివాస చలపతి, ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ కౌన్సిలర్ డా. ఎం.సంతోష్ అభినందించారు.

# ఏయూలో రోల్ ఆఫ్ అడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఇన్ రోబోటిక్స్‌పై సెమినార్



ఘట్కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 28): ఘట్కేసర్ మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ యూనివర్సిటీ లో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం లో డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లబ్-ఐఈఈఈ- ఆర్ఏఎస్, ఎన్ టీ కౌన్సిల్ ఆధ్వర్యంలో రోబోటిక్స్ రంగంలో అడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ యొక్క విశిష్టతపై ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎల్.శివరామకృష్ణ ప్రసంగించారు. రోబోటిక్స్ లో మెకానికల్ విద్యార్థులకు ఉపాధి అవకాశాలపై వివరించి, విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం ప్రొఫెసర్ శివరామకృష్ణ ను మెకానికల్ విభాగాధిపతి ప్రొఫెసర్ శ్రీనివాస చలపతి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. మదన్ మోహన్ రెడ్డి ,డా. ఎస్.జష్ కుమార్,టి.ఎన్.రవికాంత్ ,ఏ.ఎం.తనుజ ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ మేయర్ - డిప్యూటీ మేయర్‌లపై ఎన్నికల కోడ్ ఉల్లంఘన క్రింద కేసు నమోదు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మార్చి,28):ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై జవహర్ నగర్ మేయర్, డిప్యూటీ మేయర్ లపై కేసు నమోదైంది. మేయర్ శాంతి, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్‌లతో పాటు మరో ఐదు మందికార్పొరేటర్లు ఎన్నికలకోడ్ నుఉల్లంఘించిన విషయం విధితమే. ఈ నెల 27వ, తేదీ మున్సిపల్ కార్పొరేషన్‌పరిధిలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రారంభించడమే కాకుండా.. ఆసరా ఫించన్లు పంచారు. ఈ కార్యక్రమాలకు సంబంధించిన పలుసామాజిక మాధ్యమాల్లో కథనాలువైరల్ అయ్యాయి.దీంతో జవహర్ నగర్ మున్సిపల్‌కమీషనర్ తాజ్ మోహన్ రెడ్డి, ఎన్నికల అధికారి ప్రభాకర్ లు మేయర్, డిప్యూటీ మేయర్ లతో సహా ఐదుగురుకార్పొరేటర్ల పై, ఎన్నికల ఉల్లంఘనలపై జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన ఇన్ స్పెక్టర్ నాగరాజు మేయర్ శాంతి, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ తో పాటు శారద, లావణ్య, నాగరాణి, పల్లపు రవి, ప్రేమల శ్రీనివాస్ లపై కేసు నమోదు చేసినట్లు ఇన్ స్పెక్టర్ నాగరాజు తెలిపారు. ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నా ప్రతీ కష్టంలో కొడంగల్ ప్రజలు అండగా నిలిచారు

**మొదటిపేజీ తరువాయి...**

భూ సేకరణలో పట్టా, అసైన్డ్ భూములకు ఒకే ధర చెల్లించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అభివృద్ధికి సహకరించకపోతే ఈ ప్రాంతం నష్టపోతుందన్నారు. రాష్ట్రంలోనే కొడంగల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అన్నారు. ప్రజలకు మేలు జరగాలని ఈ ప్రాంతంలో అభివృద్ధి పరుగులు తీయాలన్నదే తన ఆకాంక్ష అన్నారు. తాను ఎంత పెద్ద నాయకుడైనా కొడంగల్ కుటుంబ సభ్యుడినేని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డికి కొడంగల్ నియోజకవర్గం నుంచి 50 వేల మెజార్టీ అందించాలన్నారు. మండల, బూత్, నియోజకవర్గ స్థాయిలో ఐదుగురు సభ్యులతో సమన్వయ కమిటీని నియమించుకోవాలని తెలిపారు. తిరిగి ఏప్రిల్ 8న కొడంగల్ పర్యటనకు వస్తానని, మండలాల వారీగా సమన్వయ కమిటీలతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధితో ఆదర్శవంతగా తీర్చిదిద్దుతానని, పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. తాను కష్టాల్లో ఉన్నప్పుడు కొడంగల్ ప్రజలు అండగా నిలిచారని భావోద్వేగానికి లోనయ్యారు. ఏప్రిల్ 6న సాయంత్రం హైదరాబాద్ లోని తుక్కుగూడలో జరిగే బహిరంగ సభకు కొడంగల్ నియోజకవర్గం నుంచి భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ ఆర్.గురునాథ్‌రెడ్డి, పరిగి, తాండూర్ ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి, ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, కాంగ్రెస్ నాయకులు శ్రీరాంరెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.కృష్ణంరాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్, పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్‌గుప్త, పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి, పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము, వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆటో ఢీ, వృద్ధురాలి మృతి

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 28) :
రోడ్డు దాటుతున్న ఓ వృద్ధురాలిని ఆటో ఢీకొట్టడంతో మృతి చెందిన సంఘటన పోచారం ఐటీసీ పోలీసు స్టేషన్ పరిధి యంనంపేట్‌లో గురువారం జరిగింది. పోచారం ఐటీసీ ఇన్‌స్పెక్టర్ రాజు వర్మ తెలిపిన వివరాలు...పోచారం మున్సిపాలిటీ యంనంపేట్‌లో బుధవారం సాయంత్రం మేడిపల్లికి చెందిన కర్రె యాదమ్మ(80) తన కూతురుతో కలసి మేడిపల్లి నుండి ఆటోలో వచ్చి దిగింది. ఆటో దిగిన తర్వాత తన తమ్ముడి ఇంటికి వెళ్లేందుకు రోడ్డు దాటుచుండగా రాంపల్లి నుండి ఘట్‌కేసర్ వైపు వేగంగా వెళ్లుచున్న ఆటో ఢీకొట్టింది. దీంతో తల, ముఖం, కడుపుతో పాటు ఇతర అవయవాలకు తీవ్ర రక్తగాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం స్థానికంగా ఉన్న శ్రద్ధ హాస్పిటల్‌లో ప్రధమ చికిత్స జరిపించి మేరుగైన చికిత్స నిమిత్తం నగరంలోని కామినేని హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతు గురువారం ఉదయం మృతి చెందింది. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# అటో దొంగకు రిమాండ్


నిందితుడు వీరభద్ర వీరేష్ కుమార్.

ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్ ( మార్చి 28) : జల్సాలకు అలవాటు పడ్డ ఓ యువకుడు అటోను దొంగిలించి కటకటాల పాలైన ఘటన పోచారం ఐటీసీ పోలీసు స్టేషన్ పరిదిలో జరిగింది. ఇన్ స్పెక్టర్ రాజువర్మ తెలిపిన వివరాలు.. పోచారం మున్సిపాలిటీ పరిది అన్నోజిగూడ లో నివాసం ఉంటున్న నానావత్ చందర్ తన అటో(టీఎస్ 26 టీఏ3076)ను ఇంటి ముందు ఈ నెల 26న రాత్రి పార్కు చేయగా 27 తెల్లవారు జామున చోరీకి గురైంది. దీంతో పోచారం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గురువారం ఉదయం యంనంపేట్ చౌరస్తాలో పోలీసులు వాహనాల తనిఖీలు చేపడుతుండగా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం శివారెడ్డిగూడెం గ్రామానికి చెందిన వీరభద్ర వీరేష్ కుమార్(27) అనుమానస్పద స్థితిలో కనిపించి తప్పించుకునేందుకు యత్నించాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. అన్నోజిగూడలో ఆటో ను దొంగిలించి యాదగిరిగుట్ట లోని పార్కింగ్ లో దాచినట్లు నేరాన్ని అంగీకరించారు. అటోను స్వాధీనం చేసుకుని నిందితున్ని రిమాండ్ కు తరలించారు. నిందితుడు తాగుడుకు బానిసై దొంగతనాలను ఎంచుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# మొబైల్ టాయిలెట్‌లను తొలగించడంలో మర్మమేమిటి..?

▶▶ తొలగించిన స్థానంలో వెంటనే ఏర్పాటు చేయాలి ▶▶ జల్‌పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్



జల్‌పల్లి, మేజర్‌న్యూస్ ( మార్చి 28): జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుంట చౌరస్తా వద్ద ఓ స్వచ్ఛంద సంస్థ ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మొబైల్ టాయిలెట్‌లను రాత్రికిరాత్రే అక్కడి నుండి తరలించ డం మర్మమేమిటో తెలపాలని మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్, ఉపాధ్యక్షుడు అంజద్ ఖాన్‌లు ఆరోపించారు. గురువారం పత్రిక ప్రకటనలో తెలుపుతూ... ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక చొరవతో ప్రజల సౌకర్యం కోసం మొబైల్ టాయిలెట్‌లను ఏర్పాటు చేస్తే చడిచప్పుడు లేకుండా తొలగించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. మున్సిపాలిటీ అధికారులను వివరణ కోరిన సమాధానం చెప్పకపోవడం శోచనీయమన్నారు. ప్రజలు ఎక్కవగా ఉండే ప్రాంతంలో మొబైల్ టాయిలెట్‌లను తొలగించడంతో తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారని అన్నారు. తొలగించిన స్థానంలో మున్సిఫల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకుని శాశ్వతంగా మరుగుదొడ్లు, మూత్రశాలలు ఏర్పాటు చేయాలి వారు డిమాండ్ చేశారు. నిర్లక్షం వహిస్తే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

# టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలి

▶▶ నిరుద్యోగులపై భారం మోపడం సరైనదికాదు ▶▶ ఏబీవీపీ రాష్ట్ర నాయకులు కందడి శ్రీరామ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి28): టెట్ పరీక్ష ఫీజు అధికంగా పెంచడం వల్ల నిరుద్యోగులపై అధిభారం పడుతుందని ,ప్రభుత్వం తక్షణమే టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలని ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు కందడి శ్రీరామ్ పేర్కొన్నారు. గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. గతంలో ఒక పేపర్ రాస్తే రూ. రెండు వందలు ,రెండు పేపర్లు రాస్తే రూ. మూడు వందలు ఉండేదని ,కాని ఇప్పుడు ఒక పేపర్ రాస్తే వేయి రూపాయాలు ,రెండు పేపర్లు రాస్తే రెండు వేలు ఫీజు పెట్టడం సరికాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశ పరీక్షల ఫీజులు తగ్గించి తక్కువ ఫీజుతో పోటీ పరీక్షలు నిర్వహిస్తామని హామి ఇచ్చారని ,కానీ ఎన్నికల హామిలకు విరుద్ధంగా టెట్ పరీక్ష అధిక ఫీజు పెట్టడం ఎంత వరకు సమజసమని అన్నారు. లక్షలాధి మంది నిరుద్యోగులు టెట్ పరీక్షకు సన్నద్ధమవుతున్నారని ఇప్పటికే బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధిక ఫీజులు కట్టి ,కోచింగ్ తీసుకొని పరీక్షల్లో అవకతవకల వల్ల నిరుద్యోగులు ఆర్థిక భారంతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. టెట్ పరీక్ష ఫీజు దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో పాత ఫీజు తీసుకొవాలని అదేవిధంగా పరీక్ష సెంటర్లు కూడా నిరుద్యోగులకు అందుబాటులో ఉండే విధంగా సెంటర్ల సంఖ్య పెంచాలని దీని వల్ల నిరుద్యోగుల పట్ల ప్రయాణ భారం తగ్గుతుందని ,కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉండాలని సూచించారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు ఖాయం

## ఎంపిటిసి డేరంగుల శారద శంకర్

యాచారం మేజర్ న్యూస్ (మార్చి 28) : భువనగిరి పార్లమెంట్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలువు ఖాయమని ఎంపిటిసి డేరంగుల శారద శంకర్ అన్నారు. గురువారం ఆయన నివాసంలో మల్కిజ్ గూడ వార్డు మెంబర్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కొల్లం అనంతరెడ్డి. బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బోడ అబ్బయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పార్లమెంటు నియోజకవర్గం సంక్షేమ పథకాలు గెలిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కార్యకర్త స్థాయి నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. కెసిఆర్ గుర్తించి పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించటం గర్వించదగ్గ విషయమని నాయకులు మాట్లాడారు. అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఆయనకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లేష్. డేరంగుల పాండు



వరికుప్పల రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**-అధ్యక్షుడిగా శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యానందం**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 28) : చేవెళ్ల బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం చేవెళ్ల సివిల్ జడ్జీ కోర్టు ఆవరణలోని బార్ ఆసోసియేషన్ కార్యాలయంలో జరిగాయి. చేవెళ్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా జి.శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా డి.గౌతమ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బురాన్ సత్యానందం, సంయుక్త కార్యదర్శి ఎండి తాజోద్దీన్, కోశాధికారిగా ఈ.జనార్ధన్, గ్రంథాలయ కార్యదర్శిగా ఎం.గోపాల్, క్రీడా కార్యదర్శిగా ఎండి ముక్తర్‌షరీఫ్, మహిళా ప్రతినిధిగా రోజారెడ్డి, సభ్యులుగా శ్రీధర్, యాదగిరిగౌడ్, రవీందర్, శివరాజ్‌గౌడ్, ఈశ్వర్‌లను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా అధ్యక్షులు జి.శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బురాన్ సత్యానందం మాట్లాడుతూ.... న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కమిటీ సభ్యుల సహకారంతో బార్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అనంతరం ఎన్నికైన నూతన కమిటీ అధ్యక్షకార్యదర్శిలతో పాటు కమిటీ సభ్యులను శాలువలు, పూలమాలలతో సన్మానించారు.

# ప్రభుత్వ స్థలం కాదు.. అది మా సొంత పట్టా స్థలం

**- యజమాని జగదీశ్వర్‌గౌడ్ వెల్లడి - మాజీ మేయర్‌పై చేసిన ఆరోపణలను తిప్పి కొట్టిన నాయకులు**

**- ప్రభుత్వ స్థలాన్ని కాపాడేందుకు చొరవ తీసుకుంటాం - కార్పోరేషన్ కమిషనర్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 28) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ బిల్డింగ్ నిర్మాణం పేరు చెప్పి కోట్ల రూపాయల ప్రభుత్వ స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్త చేస్తున్నారని బుధవారం డిప్యూటీ మేయర్ ప్రేమ్‌గౌడ్ చేసిన ఆరోపణలు సరైనవి కావని జగదీష్‌గౌడ్, సురేష్‌గౌడ్, ప్రవీణ్‌గౌడ్, సీతారామకృష్ణగౌడ్‌లు అన్నారు. కార్పోరేషన్ కార్యాలయంకు కేటాయించిన స్థలం విషయంలో పలు ఆరోపణలు మేయర్‌పై ఇతరులపై చేసిన వ్యాఖ్యలు తగవన్నారు. కేవలం తమపై ఆరోపణలు చేయడానికి ప్రభుత్వ స్థలమని చెబుతున్నారని, కానీ వాస్తవానికి ఈ స్థలం పట్టా స్థలమని వివరించారు. నాటి మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ కోరిక మేరకు తామే మరో నాలుగు గజాల స్థలాన్ని కోల్పోయామని వివరించారు. ప్రజలను మోసం చేసేలా ఇలాంటి ఆరోపణలు చేయడం మానుకోవాలని హితువు పలికారు.

## ప్రభుత్వ స్థలాన్ని కాపాడుతాం : కార్పోరేషన్ కమిషనర్



బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ఇటీవల జరుగుతున్న వివాదం నేపథ్యంలో కార్పోరేషన్ కమిషనర్‌ను వివరణ కోరడంతో ఆయన స్పందించారు. రెవెన్యూ అధికారులు చేపట్టిన సర్వే ఆధారంగా హద్దులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రెవెన్యూ విభాగం గుర్తించిన ప్రభుత్వ స్థలాన్ని సంరక్షించడం జరుగుతుందన్నారు. ఇందులో ఎలాంటి మార్పు ఉండదన్నారు. ప్రభుత్వ స్థలాల జోలికొస్తే సహించబోయేది ఉండదని హెచ్చరించారు.

# నాపై నిరాధారమైన ఆరోపణలు తగవు : మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 28) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్‌గా గత నాలుగేళ్ల కాలంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులను చేయడం జరిగిందని మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ స్పష్టం చేశారు. కార్పోరేషన్‌ను జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. తనపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో గురువారం ఆయన స్పందించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అభవృద్ధి పనుల విషయంలో రాజకీయాలకు తావివ్వకుండా కార్పొరేటర్లందరికీ నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. పాలకవర్గం సభ్యులు, అధికారుల సహకారంతో కార్పోరేషన్‌ను వేగంగా అభివృద్ధి చేసి చూపించడం జరిగిందన్నారు. కొంత మంది కార్పొరేటర్లు, మహిళా కార్పొరేటర్ల భర్తలు తనపై అసత్య, నిరాధారమైన ఆరోపణలు చేయడం మానుకోవాలని హితువు పలికారు. తాను ఏదైన తప్పు చేసినట్లు ఆధారాలు ఉంటే చూపాలన్నారు. కిస్మత్‌పూర్ సర్వే నెంబర్ 181 లో రెవెన్యూ అధికారులు చూపించిన హద్దులలోనే కార్పోరేషన్ కార్యాలయంను నిర్మించామని, మిగిలిన స్థలం ఎక్కడ ఉంది ? ఎంత ఉంది? రెవెన్యూ అధికారులు చూపుతారన్నారు. ప్రభుత్వ స్థలం ఎవరైనా కబ్జా చేస్తే అందరి కంటే ముందు తానే అడ్డుకుంటానన్నారు. గతంలో కార్పోరేషన్ భవనం ప్రహరీగోడను వెనక్కు జరిపి కట్టాలని పక్క కాలనీవాసులు అడ్డుపడితే తానే స్వయంగా వెళ్లి సర్ది చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఆధారాలు ఉంటే చూపాలన్నారు.

# కల్వకుర్తిలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 28 )ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ జెడ్ పి వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, ఎంపీటీసీలు కౌన్సిలర్లతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నేరం

● స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు చట్ట పరిధిలోని నిభంధనలు పాటించాలి

● జిల్లా సలహా కమిటి సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ : టి. రఘునాథస్వామి స్వామి



సమావేశంలో మాట్లాడుతున్న వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ : టి. రఘునాథస్వామి స్వామి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 28)ః గర్భస్థ లింగ నిర్ధారణ పరిక్ష చట్ట విరుద్ధమని మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్:టి.రఘు నాథ స్వామి అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ ంలో జిల్లా పి.సి అండ్ పి.ఎన్.డి.టి స్థాయి సలహా కమిటీ చైర్మన్‌ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్: గీతా ప్రసాద్ అధ్యక్షతన జిల్లా స్థాయి స్థాయిసంఘం సలహా కమిటి సమావేశం జరిగింది. ఇందులో, గర్భధారణ పూర్వ, గర్భస్త పిండ లింగ నిర్ధారణ ప్రక్రియ – నిషేధ చట్టం, అల్ట్రా సౌండ్ సోనోగ్రఫీ కేంద్రాలు, జన్యు సలహా కేంద్రాలు, జన్యు ప్రయోగశాలలు, ఇమేజింగ్ కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తు చేస్తున్న కొత్త సంస్థల ఆమోదంపై చర్చించడానికి ఈ సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇప్పటికే ఉన్న కేంద్రాల పునరుద్ధరణ, చట్టం అమలు కోసం కచ్చితమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. స్థాయి సంఘం ఈ సమావేశంలో తాజా సంస్థల పునరుద్ధరణ కోసం చేసుకున్న దరఖాస్తులను చర్చించి ఆమోదించింది. ఈ సందర్భంగా, గర్భధారణ పూర్వ, గర్భస్త పిండ లింగ నిర్ధారణ ప్రక్రియ నిషేధ చట్టం1994, రూల్ 1996ల అమలు కోసం కమిటీ సభ్యులు విలువైన సలహాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్: టి.రఘునాదస్వామి మాట్లాడుతూ...జిల్లాలోని స్కానింగ్ కేంద్రా ల నిర్వాహకులు చట్టం పరిధిలోని నిబంధనలు పాటించాలనిసూచించారు. చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తే మూడేళ్ల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధించను న్నామని వెల్లడించారు. జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల్లో తనిఖీలు చేస్తున్నామని పేర్కొన్నారు. తల్లిగర్భంలో ఉన్నప్పుడు శిశువు ఆడా, మగ అని తేల్చరాదన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట విరుద్ధమని, దీనిని నిర్వహించే సెంటర్స్ ప్రాసిక్యూ షన్‌ను ఎదుర్కోవాల్సి వహిస్తుందన్నారు. ఇతర ప్రయోజనాల కోసం లింగ నిర్ధార ణ పరీక్షలు, డయాగ్నస్టిక్ టెక్నిక్‌లను అమలు చేయకూడదని హెచ్చరిం చారు. ఈ సమావేశంలో శిశు వైద్యులు డాక్టర్: రాజేంద్ర ప్రసాద్, గైనకాలజిస్ట్ డాక్టర్: స్వర్ణలత,డాక్టర్: డి. స్వర్ణలత(జన్యు శాస్త్రవేత్త), అసిస్టెంట్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ అరుంధతి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాఘవేంద్ర, ఎన్.జీ.వో కప్రే టీమ్ కుమార కృపా, మహిళా శక్తి మై వాయిస్ సంఘం సభ్యురాలు హైమవతి, ఎన్.జీ.వో వో.ఎం.ఎఫ్.ఐ సభ్యురాలు ఏంజెలా దేవిస్ సమావేశం లో పాల్గొన్నారు.

# నేను పార్టీ మారే ప్రసక్తే లేదు : మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



పార్టీ శ్రేణులతో చర్చిస్తున్న పైలెట్

తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 28)ః
తాను పార్టీ మారుతున్నట్లు వస్తున్న పుకార్లను ఎవరు నమ్మవద్దు అని తాను పార్టీ లోనే ఉంటూ బి ఆర్ ఎస్ పార్టీ బలోపేతం కోసం ముందుకు సాగుతనని తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని తన నివాసంలో గురువారం నాడు ఈ సెగ్మెంట్‌కు చెందిన పార్టీ నేతలతో ముచ్చటించారు. తాను పార్టీ మారు తున్నట్లు కొందరు కావాలని పుకార్లు చేస్తున్నరని ఆయన మండిపడ్డారు. పార్టీనీ మరింత బలోపేతం చేస్తూ అందరికీ అందుబాటులో ఉంటూ అండగా ఉంటానని ఆయన చెప్పారు. ముమ్మందు బిఆర్ఎస్ పార్టీకే మంచి భవిష్యత్తు ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మునిగి పోహే దుస్థితిలో ఉందని అన్నారు. మధ్యంతర ఎన్నికలు కుడా వచ్చే అవకాశం ఉందని ఆయన చెప్పారు. రేపు శనివారం నాడు తాండూరు పట్టణ సమిపంలోని జీపిఆర్ గార్డెన్‌లో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేసినట్లు ఈ సమావేశంకు కేటీఆర్‌తో పాటు అభ్యర్థి కసానీ జ్ఞానేశ్వర్ హాజరవుతున్నట్లు పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంకు సెగ్మెంట్‌లోనీ తాండూరు టౌన్‌తొ పాటు తాండూరు, యాలల, పెద్దేముల, బషీరాబాద్ మండ లాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలను తరలించు క రావాలి అని మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో వివిధ మండలాలకు చెందిన నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎఫ్ఎస్‌సిఎస్ అభివృద్ధికి రైతులు సహకరించాలి

● కొత్తగా ఎల్‌టి రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం

● తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలి

● ఎఫ్ఎస్‌సిఎస్ సర్వసభ్య సమావేశంలో చైర్మన్ ధ్యావరి విష్ణువర్ధన్ రెడ్డి వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మెన్ విష్ణువర్దన్ రెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి28)ఃసంఘంలో ఉన్న రైతులకు కొత్తగా ఎల్ టి రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని పెద్దేముల్ సొసైటీ చైర్మన్ ధ్యావరి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలో రైతు సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సొసైటీ అభివృద్ధికి రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రైతులు సంఘంలో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని సూచించారు. రుణమాఫీ పొందిన రైతులకు చెక్కులను కూడా అందజేశామని తెలిపారు. వచ్చే ఖరీఫ్ సీజన్ దృష్టిలో పెట్టుకొని రైతులకు సకాలంలో యూరి యా, డిఎపి, కొరత లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్ట ర్లు గోపాల్, పద్మమ్మ,సుగుణమ్మ, వెంకటప్ప, గేమ్యా, సొసైటీ మేనేజర్, సిబ్బంది ఫయాజ్, పెంటప్ప ,ప్రవీణ్ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా కొనసాగుతున్న పదోతరగతి పరీక్షలు

● 2,822 మందికి గాను 2,768 మంది హాజరు

● 57 మంది గైర్హాజరు



తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 28)ః పదో తరగతి పరీక్షలు ప్రశాం తంగా కొనసాగుతున్నాయి. తాండూరుతోపాటు మండలంలోని వివిధ పరీక్షా కేంద్రాల్లో మొత్తం 2,822 మంది విద్యార్థులకు గాను 2,768 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. శిశుమందిర్ పరీక్షా కేం ద్రంలో 191, కరన్ కోట్ జెడ్పీహెచ్ఎస్లో 218, గంగోత్రి విద్యాలయంలో 231, ఉర్దూ మీడియం బాలికల పరీక్షా కేంద్రంలో 196, కృ ష్ణవేణి టాలెంట్ స్కూల్లో 124, సేయింట్ మార్క్స్ స్కూల్లో 299, ప్రభుత్వ ఉన్నత పాఠశాల(జీజేసీ)లో 193, నలంద హైస్కూల్ లో 250, మల్కాపూర్ జెడ్పీహెచ్ఎస్లో 188, ఫ్రంటైన్ స్కూల్లో 125, సేయింట్ మేరీ స్కూల్లో 233, విజయ విద్యాలయంలో 123, శివసాగర్ హైస్కూల్లో 133, గవర్నమెంట్ హైస్కూల్లో 249 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. 57మంది పరీక్షకు గైర్హాజ రైనట్లు అధికారులు తెలిపారు.

# బీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా వీరేంద్ర రెడ్డి

● నియమించిన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (మార్చి 28)ః తాండూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా కోటబబాస్పల్లికి చెందిన సిరిగిరిపేట్ వీరేంద్రరెడ్డి – నియమితులయ్యా రు. గురువారం మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తాండూరులో జరిగిన మండల కార్యకర్తల సమావేశం అనంతరం మండల అధ్యక్షున్ని ప్రకటించారు. గతంలో అధ్యక్షుడిగా ఉన్న గుర్రంపల్లి రాందాస్ కాంగ్రెస్‌లో చేరడంతో గత నాలుగు నెలలుగా అధ్యక్ష పదవి ఖాళీగా ఉంది. తాజాగా వీరేందర్ రెడ్డిని రోహిత్ రెడ్డి నియమించారు. ఈ సందర్భ ంగా పలువురు నాయకులు, కార్యకరలు శుభాకాంక్షలు తెలిపారు. కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.

# కడుపునొప్పి భరించలేక పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

ఎస్ఐ విట్టల్ రెడ్డి



వీరేశం (ఫైల్ ఫోటో)

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 28)ః కడుపునొప్పి భరించలేక ఓ వ్యక్తి గుర్తు తెలియని పురుగుల మందు సేవించి మృతి చెందిన సంఘటన కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపిన వివరాలు వీరారెడ్డి పల్లి గ్రామానికి చెందిన నాగారం వీరేశం (48) గత కొంతకాలంగా అనారోగ్యం బాగా లేక కడుపునొప్పి భరించలేక గురుతు తెలియని పురుగుల మందు సేవించి ఉండగా ఇంట్లో భార్య గమనించి తాండూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తుండగా మృతి చెందినట్లు పేర్కొన్నారు. భార్య తన భర్త మరణానికి ఎవరు కారకులు కారని ఫిర్యాదులు పేర్కొంది భార్య పిల్లతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# వివాహానికి హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



కోటపల్లి,మేజర్‌న్యూస్(మార్చి28):వివాహానికి హాజరై నూతన వధువరులను వికారాబాద్ ఎమ్మెల్యే,తెలంగాణ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆశీర్వదించారు. మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన బేగరి బాలయ్య కుమారుడి వివాహం రాంపూర్ గ్రామంలో గురువారం జరిగింది. ఈ వివాహానికి గడ్డం ప్రసాద్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెనుక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# సుద్ద గుంత నీళ్లలో పడి యువకుడు మృతి

● మృతుడు మారెపల్లికి చెందిన బోయిని గోపాల్



వికారాబాద్ జిల్ల ప్రతినిధి,మేజర్‌న్యూస్ (మార్చి28)ఃసుద్ద గుంత నీళ్లలో పడి ఓ యువకుడు మృతిచెందిన సంఘటన పెద్దేముల్ మండల పరిధిలోని మారేపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. పెద్దేముల్ ఎస్ఐ కె.గిరి తెలిపిన వివరాల ప్రకారం.... మండల పరధిలోని మారెపల్లి గ్రామానికి చెందిన బోయిని హన్మప్ప తన ఇద్దరూ కుమారులతో కలిసి బుధవారం తమ గ్రామ సమీపంలోని తమ వ్యవసాయ పొలంలో పత్తి కట్టేలు తీయడానికి వెళ్లారు.పత్తి కట్టెలు తీయడం అయిపోయిన తర్వాత సాయంత్రం హన్మప్ప చిన్న కొడుకు బోయిని గోపాల్(34) స్నానం చేద్దామని పక్కనే ఉన్నటు వంటి తాండూరు పట్టణానికి చెందిన ఆసిఫ్ అను వ్యక్తి యొక్క సుద్ధ గనిలో ఉన్న సుద్ధ గుంతలోకి వెళ్లాడు. ఇంతసేపైనా గోపాల్ తిరిగి రాకపోవడంతో అతని తండ్రి హన్మప్ప,అన్న శ్రీనివాస్ సుద్ధ గుంత దగ్గరికి వెళ్లి వెతకగా వారికి గోపాల్ అచూకి లభ్యం కాలేదు.దీంతో ఈ విషయం వారి కుటుంబ సభ్యులకు మరియు గ్రామస్తులకు తెలుపగా అందరూ కలిసి వెతకగా గురువారం ఉదయం అందాజ 6 గంటలకు గోపాల్ మృతదేహం సుద్దగుంట నుండి బయటపడింది.ఈ మేరకు మృతుని తండ్రి హన్మప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గిరి తెలిపారు.

# అక్రమ నిర్మాణాలకు శంషాబాద్ మంచి అడ్డానా...?



శంషాబాద్, మేజర్‌న్యూస్ (మార్చ్ 28) : ఇటీవల శంషాబాద్ మున్సిపాలిటీ, మండల పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు యెద్ధేచ్చా కొనసాగున్నాయి. అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తిన విధంగా వ్యవమిరిస్తున్నారు. శంషాబాద్ రింగురోడ్డుకు ఇరువైపుల సర్వీసు రోడ్డు వెంబడి అక్రమ నిర్మాణాలు విచ్చలవిడిగా పెద్దెత్తున కోనసాగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. ఏంజరుగుతుందో తెలియని వాతావరణం పేదోడు ఇల్లు కట్టుకుంటే నిబందనలంటు వాలిపోయే అధికారులకు బడా బాబుల నిర్మాణాలు కనబడవా..? శంషాబాద్ మున్సిపల్-మండల పరిధిలో నిబందనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు ప్రజాప్రతినిధులు ఎందుకు దృష్టి సారించడంలేదో బోదపడడంలేదు. కానీ... శంషాబాద్ మండల పరిధిలోని పెద్దగోల్కోండ సర్వీసు రోడ్డు వెంబడి ఇటీవలి కాలంలో సర్వీసు రోడ్డుకానుకుని వెంచరులో నిబందనలకు విరుద్ధంగా పెద్దెత్తున నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ నిర్మాణాలు ప్రజాప్రతినిధుల అండదండలతో జరుగుతున్నాయనేది ప్రజల ఆరోపణ 111జీఓ నిబందనలు ఉల్లంగించి నిర్మాణాలను చూసిచూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు ఎందుకు చర్యలు చేపట్టడంలేదో అర్ధంకాని ధోరణి. శంషాబాద్ మున్సిపల్ పరిధిలో అన్ని రోడ్లవెంబడి నిభందనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు భారీ స్థాయిలో జరుతున్నా.. మున్సిపల్ అధికారులు ఎందుకు నిమ్మకు నీరెత్తిట్టు ఉన్నారో తెలియదు. ఇటీవల మున్సిపల్ పరిధిలో అక్రమార్కులు దేవాలయాలు, స్మశాన వాటికలు సైతం ఆక్రమించి వెంయచర్లు ప్లాట్లు చేసి అధిక ధరకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని ఇటీవల స్థానిక రాజకీయ పార్టీల నాయకులు అధికారులకు వినతి పత్రతాలు సమర్పించినా ఎలాంటి చర్యలు చేపట్టక పోవడం సోచనీయం. శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి రోడ్డు వెంబడి చారీనగర్ వెళ్లే రోడ్డు వెంబడి భారీ స్థాయిలో విల్లాలు భారీ నిర్మాణాలు యెద్దేచ్చగా జరుగుతున్నాయి అక్కడ చెరువులు కుంటలు సైతం పూర్తిగా మటుమాయంచేసి మరీ నిర్మానాలు చేపడుతున్నారు కానీ అధికారులకు స్థానిన నాయకులకు ఇది కనిపించడంలేదా...లేక ఎమైనా వ్యవమారాలు చక్కబెడుతున్నారని ప్రజల అంటున్నారు. శంషాబాద్ మున్సిపల్ పరిధిలో నిర్మాణాలపై హెఎండీఏ అధికారులు, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, కమీషనర్లు ఎలా ఇచ్చారని ప్రలంటున్నారు. ఇప్పటికైనా ఈ నిర్మాణాలపై ఉన్నతాధికారులు దృష్టి సారించి నియంత్రించేందు చర్యలు చేపట్టాలని ప్రజలంటున్నారు. శంషాబాద్ అక్రమ నిర్మాణాలపై అధికిరులకి ఎందుకంత అలసత్వం ...? శంషాబాద్ మున్సిపల్ మండల వ్యాప్తంగా నిబందనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలపై అధికారులకు









ఎందుకంత అలసత్వం, మౌనం అని స్థాని ప్రజానీకం ప్రశ్నిస్తున్నారు. ఈ నార్మాణాల వెంట అధికార్ముల, ప్రజాప్రతినిధుల హాస్తం వున్నందువల్లనే 111జీఓను కూడ లెక్కచేయకుండా రియల్ దుండగులు రెచ్చిపోతున్నారని స్తానిక ప్రలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా స్థాయి ఉన్నతాధికారులు కల్పించుకుని శంషాబాద్ వ్యాప్తంగా అక్రమ నిర్మాణాలను అరికట్టాలి ప్రభూత్వ భూములను రక్షించాలని స్థానిక ప్రజలు అంటున్నారు.

# మన్నె జీవన్‌రెడ్డి గెలుపు ఖాయం : షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మార్చి 28) : ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రముఖ పారిశ్రామికవేత్త మన్నె జీవన్‌రెడ్డి గెలుపు ఖాయమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జరిగిన ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్‌పార్టీ ఒక గొప్ప పారిశ్రామికవేత్తను బరిలో నిలిపితే బీఆర్ఎస్ ఒక భూ కబ్జాదారుడిని నిలబెట్టిందన్నారు. పాలమూరు ప్రగతి ముందుకు సాగాలంటే మన్నె జీవన్‌రెడ్డి గెలుపు ముఖ్యమని, అందుకు అనుగుణంగానే పలువురు ప్రజాప్రతినిధులు తమ ఓటును వినియోగించుకున్నారన్నారు. ప్రజాప్రతినిధుల నుంచి కాంగ్రెస్‌కు వచ్చిన స్పందన చూస్తే ఖచ్చితంగా మన్నె జీవన్‌రెడ్డి గెలుస్తారన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, సీనియర్ నేత చెంది తిరుపతిరెడ్డి, రఘు, బాల్‌రాజ్‌గౌడ్, పురుషోత్తంరెడ్డి, జమృత్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల కేంద్రాన్ని పరిశీలించిన డిసిపి సునీత రెడ్డి



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (మార్చి 24): రాబోయే లోక్ సభ ఎన్నికల సందర్భంగా మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి గురునానక్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఈవీఎం లను పరిశీలించారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలో గురు నానక్ ఇంజనీరింగ్ కళాశాలలో లోక్ సభ ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన ఎన్నికల కేంద్రంలో డిస్ట్రిబ్యూషన్ స్ట్రాంగ్ రూమ్ ల తో పాటు ముందస్తుగా సౌకర్యాలను పర్యటించారు. అనంతరం డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఎన్నికల సిబ్బందికి తగు జాగ్రత్తలు, భద్రతాచార్యులు, ఎన్నికల ప్రవర్తన నియమావళి గురించి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ అనంతరెడ్డి, ఏసీపీ కె పీటర్ వాట్సాల రాజు, సీఐ సత్యనారాయణ, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా మల్లెపల్లి జగన్ ఏకగ్రీవ ఎన్నిక



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 28) తెలంగాణ బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు గురువారం.రాష్ట్రవ్యాప్తంగా అన్ని కోర్టులలో బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించడం జరిగిందని.. అందులో భాగంగా ఆమనగల్లు బార్ అసోసియేషన్ ఎలక్షన్ ఆఫీసర్ లక్ష్మణ శర్మ తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు న్యాయవాదుల అందరి సమిష్టి నిర్ణయంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఆమనగల్లు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ వివరాలను ఆయన వెల్లడించారు. అధ్యక్షులుగా.మల్లెపల్లి జగన్ ఉపాధ్య క్షులుగాబి. సుధాకర్ రెడ్డి జనరల్ సెక్రెటరీ.దుద్దు ఆంజనేయులు యాదవ్, జాయింట్ సెక్రటరీ.ఏర్పుల రామకృాష్ణ, లైబ్రరీ సెక్రెటరీ.ఎర్రవోలు శేఖర్ ట్రెజరర్.బదరిపల్లి మధు లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ ఎన్నికలలో సీనియర్ న్యాయవాదులు . మల్లేష్ గౌడ్, జానకిరాములు యాదవ్, యాదిలాల్, న్యాయవాదులు విజయకుమార్, కొప్పు కృాష్ణ, ఏ. మల్లేష్, దేవేందర్, కే. గణేష్, బిక్య నాయక్, మురళీకృాష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సును ఢీ కొట్టిన టిప్పర్‌లారీ బస్సులో కొందరికి గాయాలు





శంషాబాద్, మేజర్ న్యూస్ (మార్చ్ 28) : శంషాబాద్ మం డలం కాచారం గ్రామ పరిధిలో షాబాద్ నుం డి అఫ్జల్‌గంజ్ వెళు తున్న ఆర్టీసీ బస్సు ను ఎదురుగా వస్తున్న టిప్పర్ లారీ డీ కొట్టడంతో లారీ పూర్తిగా బోల్తా పడింది. ఆర్టీసీ బస్సు డ్రైవరుకి ప్రయాణికులకు కొందరికి గాయాలు కావడంతో ఘటానా స్థలానికి వచ్చిన పోలీసులు వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరళించారు. టిప్పరు లారీ డ్రైవరు త్రాగిన మత్తులో డ్రైవింగ్ చేస్తున్నట్టు పోలీసులు అనుమానించారు. టిప్పరు డ్రైవరు పరారీలో వున్నట్టు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

## ఎదురుగా వస్తున్న బైకుని ఢీకొట్టిన కారు - వ్యక్తికి తీవ్ర గాయాలు



కొందుర్గు, మేజర్ న్యూస్ ( మార్చి 28) : ఎదురుగా వస్తున్న బైకును డీకోట్టిన సంఘటన కొందుర్గు మండల పరిధిలోని శ్రీరంగాపూర్ గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. గురువారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని విశ్వనాథ్‌పూర్ నుండి షాద్‌నగర్ వైపు వెళ్తున్న సురేష్‌గౌడ్ (28), కక్కులూరునుంచి కారు నడుపుతున్న నర్సింహులు గుర్రంపల్లికి వెళ్తున్న ప్రయాణంలో సురేష్‌గౌడ్ బైకును అకస్మాత్తుగా డీకోట్టడంతో ఆ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఉస్మానియా ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. సురేష్‌గౌడ్ మామా లింగం గౌడ్ పిర్యాదు మెరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తూ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# కన్నుల పండువగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మార్చి 28): పట్టణంలోని ఠాగూర్ హైస్కూల్‌లో గ్రాడ్యూయేషన్ డే వేడుకలను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులు సోషల్ మీడియా వంటి వాటికి అధిక సమయం ఇవ్వకూడదన్నారు. స్మార్ట్ ఫోన్‌కోసం విద్యార్థులు అధికంగా సమయం కేటాయించడంవల్ల సమయం వృథా కావడంతోపాటు ఆలోచన శక్తి, ఆరోగ్యం క్షీణిస్తుందని, పుస్తకాల, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలపట్ల దృష్టి పెట్టాలన్నారు. గ్రాడ్యూయేషన్ డే వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ఉత్సాహం పెంపొందుతుందన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కెఎల్ఐ అసంపూర్తి పనులను వెంటనే పూర్తిచేసి రైతాంగాన్ని ఆదుకోవాలి

- డి-82 ఉపకాలువకు సేకరించిన భూముల్లో యేండ్లు గడుస్తున్నా పూర్తికాని కల్వర్టుల నిర్మాణం
- రోడ్లు దాటాల్సిన చోట కల్వర్టులు లేక వరదనీరు ప్రవహించి ధ్వంసమవుతున్న పంటపొలాలు
- తక్షణమే కెఎల్ఐ ఉప కాలువ అసంపూర్తి పనులను పూర్తిచేసేలా అధికారులు చర్యలు చేపట్టాలి : మండల కో-ఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి







మండల కో-ఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 28): మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా మాడ్గుల మండలం నాగిల్ల వరకు సాగునీటిని అందించడానికి డి-82 ఉప కాలువ నిర్మాణం యేండ్ల కాలంగా అసంపూర్తిగా నిలిచి మండల ప్రజలు, రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నదని మండల కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి అన్నారు. ఈ ఉప కాలువ ద్వారా మండలంలోని నాగిల్ల వరకే కాకుండ నీటి గ్రావిటిని దృష్టిలో ఉంచుకొని గత ప్రభుత్వం మండల పరిధిలోని అప్పారెడ్డిపల్లి, నర్సాయపల్లి, బ్రాహ్మణపల్లి, కొత్త బ్రాహ్మణపల్లి గ్రామాల శివారు వరకు రైతుల భూముల్లో కాలువలు తవ్వి వదిలేసినట్లు ఆయన విమర్శించారు.మాడ్గుల మండలం కొత్తబ్రాహ్మణపల్లి గ్రామంలో తుమ్మ జోజిరెడ్డి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ గత ప్రభుత్వ ఉదాసీనత మూలంగా కనీసం ఉప కాలువ నిర్మాణంలో భాగంగా రోడ్లు దాటాల్సిన చోట్ల కల్వర్టుల నిర్మాణం సైతం పూర్తి చేయలూదని, దీంతో వర్షాకాలంలో ఎగువ నుండి వచ్చే వరదనీరు రోడ్ల కిందినుండి కాలువ నిర్మించకపోవడంతో రోడ్డు పక్కనున్న పంటపొలాల్లో ప్రవహించి విలువైన పంటలతో పాటు సారవంతమైన భూములు ధ్వంసమై రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అసంపూర్తి కాలువ నిర్మాణ పనులను త్వరిగతిన పూర్తిచేయాలని సంబంధితశాఖల అధికారులను స్థానిక రైతులు పలుమార్లు కోరుతున్నా పట్టించుకోవడం లేదని, కొత్త బ్రాహ్మణపల్లి శివారులో కొన్నిచోట్ల కల్వర్టు నిర్మాణానికి అవసరమైన కంకర, ఇతర సామాగ్రిని డంప్‌చేసి సైతం యేండ్లు గడుస్తున్నట్లు జోజిరెడ్డి విమర్శించారు. ఇప్పటికైనా మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి కెఎల్ఐ డి-82 ఉప కాలువ అసంపూర్తి పనులను పూర్తి చేసేలా చర్యలు చేపట్టని పక్షంలో బాధిత రైతులతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి , జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిల దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు జోజిరెడ్డి వివరించారు.

# ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామి శిఖర, శ్రీ మహాలక్ష్మి విగ్రహ యంత్ర ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి బజరంగ్ హిల్స్(వెన్నెలగడ్డ) లో గోవర్ధన ప్రవీణ్ కుమార్ ఆచార్యుల వారి ఆధ్వర్యంలో గురువారం శ్రీ భక్త కార్య సిద్ధి హనుమాన్ దేవస్థానంలో ఆంజనేయ స్వామి శిఖర, శ్రీ మహాలక్ష్మి విగ్రహ యంత్ర ప్రతిష్ట మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి ఆలయానికి విచ్చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి పిఠాధిపతుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల సందర్శనంతో మనసు ప్రశాంతంగా ఉంటుందని అన్నారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర్, మధుసూదన్ ముదిరాజ్, తిరుపతి, నార్లకంటి దుర్గయ్య, నాగదీప్ గౌడ్, అర్జున్, మహేష్ శివ తదితరులు పాల్గొన్నారు.

# ఆనం మీర్జా ఆధ్వర్యంలో దావత్-ఎ-రంజాన్, హైదరాబాద్ లో అతిపెద్ద రంజాన్ ఎక్స్‌పో

## ప్రారంభించిన బాలీవుడ్ నటి రవీనా టాండన్



హైదరాబాద్ మేజర్ న్యూస్: రంజాన్ పర్వదినం నేపథ్యంలో దావత్-ఎ-రంజాన్ పేరుతో ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సానియా మీర్జా సోదరి ఆనం మీర్జా అధ్వర్యంలో మెహిదీపట్నంలోని కింగ్ ప్యాలెస్ లో 14రోజుల పాటు ఎక్స్ పో నిర్వహిస్తున్నారు. ఈ ప్రదర్శనను ప్రముఖ బాలీవుడ్ నటి రవీనా టాండన్ ప్రారంభించారు. ఈ నైట్ బజార్ ప్రదర్శన లో పిల్లలు మహిళలతో పాటు అన్ని వయస్సుల వారు ఇష్టపడే ఫ్యాషన్ దుస్తులతో పాటు రంజాన్ పండగకు అవసరమయ్యే అన్ని రకాల వస్తువుల స్టాల్ల్సు ఈ ప్రదర్శనలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. 27 మార్చి 2024 నుండి 10 ఏప్రిల్ 2024 వరకు ఈ ప్రదర్శన జరుగుతుంది.

అనమ్ మీర్జా, ఆమె భర్త క్రికెటర్/లాయర్ అయిన అసదుద్దీన్ మొహద్(భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ అజారుద్దీన్ మొహద్ కుమారుడు)తో కలిసి మూడోసారి ఈ వేడుకను నిర్వహిస్తున్నారు. హైదరాబాద్లోని అతిపెద్ద ఎక్స్పో అయిన దావత్-ఎ-రంజాన్ ఈవెంట్ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని రవీనా టాండన్ అన్నారు. హైదరాబాద్ అంటే చాలా ఇష్టం, చాలా రోజుల తర్వాత నేను హైదరాబాద్కి వచ్చాను, హైదరాబాద్ బిర్యానీ, హలీమ్ రుచులను ఎంతగానో ప్రేమిస్తానని,ప్రదర్శనలో భాగంగా అనేక రకాల స్టాల్స్, ఫుడ్ ఐటమ్స్ సరదాతో కూడిన అతిపెద్ద ప్రదర్శనగా ఇది నిలుస్తుందని ఆనం మిర్జా అన్నారు. ఈ నెల ఏప్రిల్ 10 వరకు ఈ వేడుక జరుగుతుంది. నేను హైదరాబాది ని రంజాన్ మాసంలో అందరికీ ఇష్టమైన ఈ 14 రోజుల ప్రదర్శనను నగర వాసులకు అందుబాటు లోకి తీసుకు రావడం ఆనందంగా ఉందన్నారు. హైదరాబాద్ నగరంలో నడిబొడ్డు ఉన్న ఓల్డ్ సిటీలో ఈ ప్రదర్శనను తీసుకురావడం నాకు చాలా సంతోషంగా ఉందని అనమ్ మీర్జా అన్నారు. దావత్-ఇ-రంజాన్ వేదిక భాగస్వామి అయిన అబండెన్స్ రీజినల్ హెడ్ మిస్టర్ జాకీ జియావుద్దీన్ అలీ మాట్లాడుతూ.. ఈ రకమైన ఈవెంట్తో అనుబంధం కలిగి ఉన్నందుకు చాలా గొప్పగా ఉందన్నారు. ప్రదర్శనలో గాజుల మెరువులు, హలీమ్ సువాసన, ఇరానీ చాయ్ రుచి మెహందీ యొక్క మెరువును ప్రతి ధ్వనిస్తుందన్నారు.

# విఎన్ఆర్ విజెఐఈటిలో లవ్ సాంకేతిక కోసం సైబర్ సైన్యంపై కార్యశాల



నిజాంపేట్ మేజర్ న్యూస్ :విఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలోని సి ఎస్ ఈ (సైబర్ సెక్యూరిటీ డేటా సైన్స్) ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విభాగం క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో సాంకేతికాభివృఎద్ధి, కెరియర్ అవకాశాల గురించి గురువారం కార్యశాల నిర్వహించారు. క్లౌడ్ సెక్యూరిటీ అలయన్స్ బెంగళూరు చాప్టర్, ఐ ఎస్ సి 2 చాప్టర్ హైదరాబాద్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యశాలలో సుమారు 530 మంది విద్యార్థులు పాల్గొనగా, డిజిటల్ సెక్యూరిటీకి సంబంధించిన వివిధ రంగాలకు చెందిన నిపుణులు, నిష్ణాత్ములు డేటా అప్లికేషన్స్ క్లౌడ్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి రంగాల్లో భద్రతాపరమైన సాంకేతిక పరిజ్ఞానం, విపత్తులు, విపత్తు నిర్వహణ ఎంత ముఖ్యమో సోదాహరణంగా వివరించారు. ఈ కార్యశాల ద్వారా వక్తలే కాక సి ఎస్ ఏ బెంగుళూరు చాప్టర్ ప్రతినిధులు విద్యార్థుల కెరియర్ కి తగు మార్గదర్శనం చేశారు. ఈ కార్యాశాల ప్రారంభోత్సవంలో కళాశాల ప్రధానోపాధ్యాపకులు సిడి నాయుడు, సంచాలకులు బి చెన్నకేశవరావు, సిఎస్ఇ, సిఎస్డిఎస్ విభాగాధిపతి ఎం రాజశేఖర్, సి ఎస్ ఏ బెంగళూరు చాప్టర్ అధ్యక్షురాలు దీవదారి సత్యవతి తదితరులు పాల్గొన్నారని సమన్వయకర్తలు వి ప్రశాంతి జి మౌనికలు తెలిపారు. కళాశాల ప్రధానోపాధ్యాపకులు, సంచాలకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ సైబర్ సెక్యూరిటీ రంగంలో పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయని, వాటిని గమనిస్తూ సాంకేతికాభివృఎద్ధికి అనుగుణంగా తమ పరిజ్ఞానం పెంపొందించుకోవాలని ఉద్బోధించారు. రాజశేఖర్ మాట్లాడుతూ సైబర్ భద్రత రంగంలో మార్పులు వేగంగా వస్తాయని విజె గరుడ పేరిట ఏర్పరిచిన విజిలెన్స్ క్లబ్ ద్వారా ఆయా మార్పులను విద్యార్థులకు అధ్యాపకులకు అర్థమయ్యే విధంగా అందిస్తామని వివరించారు.

# సాంకేతిక నైపుణ్యాల మెరుగుదల కోసం బీఈఎక్స్‌ఎల్‌తో గీతం అవగాహన

హైదరాబాద్ ,మేజర్ న్యూస్ ప్రతినిధి: విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడానికి గాను బీఈఎక్స్ఎల్ ఇండియా కన్సల్టింగ్ గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం గురువారం అవ గాహన ఒప్పందం చేసుకుని,తమ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని అధికారికంగా ప్రకటించాయి. గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరక్టర్. ప్రొఫెసర్ సి.ఆర్.శాస్త్రిల సమక్షంలో ఈ అవగాహన కుదిరింది. గీతం-బీఈఎక్స్ ఎల్ మధ్య సహకారం భారతీయ నిర్మాణ పరిశ్రమలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడాన్ని ప్రోత్సహించడం పై దృఎష్టి సారించడమే గాక, సామర్థ్యాన్ని పెంచడం,జాప్యం లేదా న్యాయాలను తగ్గించడంపై దృఎష్టి సారించింది. బీఈఎక్స్ఎల్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్ ల సూట్ ను ఉపయోగించి ఓపెన్ బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ (బీఐఎం), ఇంటిగ్రేటెడ్ బీఐఎం వినియోగాన్ని ప్రోత్సహించడం, గీతం విద్యార్థులకు అవసరమైన డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ శిక్షణ అందించడం, అధునాతన బీఐఎం మేనేజ్మెంట్ టెక్నిక్ లో పరిశోధనను ప్రోత్సహించడం ఈ ఎంవోయూ లక్ష్యం. ఇందులో భాగంగా,స్కూల్ ఆఫ్ టెక్నాలజీ లోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'బీఈఎక్స్ ఎల్ మేనేజర్ ను ఉపయోగించి నిర్మాణ నిర్వహణ కోసం ఇంటిగ్రేటెడ్ 5డీ బీబిఎం' పేరిట, ఆ



సంస్థ సీనియర్ కన్సల్టెంట్ మన్సూర్ అహ్మద్ ఆతిథ్య ఉపన్యాసం చేశారు. నిర్మాణ పరిశ్రమలో బీఐఎం ప్రాముఖ్యత, పరిశ్రమ భవిష్యత్తు కోసం. దాని వినియోగం వంటి అంశాలను ఆయన వివరించారు. బీఐఎంను వినియోగించే విధానం, తద్వారా ఒనగూరే ప్రయోజనాలను అదే సంస్థ కన్సల్టెంట్ జి.సుప్రియ విద్యార్థులకు ప్రయోగాత్మకంగా చేసి చూపారు.సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ సీహెచ్, అఖిలేష్ అతిథులను స్వాగతించి, జ్ఞాపికలతో సత్కరించగా, అసిస్టెంట్ ప్రొఫెసర్ సునీల్ నందిపాటి వందన సమర్పణ చేశారు.

# హన్మంత్ రెడ్డిని సన్మానించిన వెంకటేశ్వరావు

నిజాంపేట్ మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో నిన్న కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయినందున కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని గురువారం మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ మే 13న జరుగనున్న ఎంపీ ఎన్నికల్లో మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించడ కోసం సైనికుల్లా పని చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు సాగర్ రావు, రంగారావు, గణేష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో మంచి నీటి ఎద్దడి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

● జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వెల్లడి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (మార్చి28)ః వేసవిలో మంచి నీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. జిల్లాలో మున్సిపల్, గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాకు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు బోరేవెల్స్, చేతిపంపులను మరమ్మతులు చేపట్టే దిశగా మిషన్ భగీరథ అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో గురువారం ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బోర్ వెల్స్, చేతి పంపులు పనిచేయనట్లయితే ఏప్రిల్ 5వ తేదీలోపు మరమ్మత్తు ల పనులు పూర్తి చేసి వినియోగంలోకి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు త్రాగునీరు అందించ డంలో అలసత్వం వహించిన, నిర్దేశించిన గడువులోపు మరమ్మతులు చేపట్టని అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగు తుందని ఆయన హెచ్చరించారు. మిషన్ భగీరథ నీరు అనివార్య కారణాలవల్ల నిలిచిపోయినట్లయితే ప్రత్యామ్నాయంగా త్రాగు నీటిని అందించేందుకు ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని సూచించారు. మిషన్ భగీరథ, పంచాయత్ రాజ్, మున్సిపల్ అధికారులు సమన్వయంతో విధులు నిర్వహిస్తూ మంచినీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలు ఉన్న గ్రామాలను గుర్తించి సత్వరమే పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇప్పటికే మంజూరైన పనులన్నింటినీ పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా పంచాయతీ అధికారి జయసుధ,మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు బాబు శ్రీనివాసు, నాగేశ్వరరావు, మిషన్ భగీరథ ఏఈలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

### ఉపాధిహామీ పనుల కల్పనలో రాష్ట్ర స్థాయిలో

# వికారాబాద్ జిల్లాకు మొదటి స్థానం



● డిఆర్‌డిఓ ఎ.శ్రీనివాస్ ● జిల్లాను మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేసిన డిఆర్‌డిఎ కార్యాలయ అధికారులు,సిబ్బందిని అభినందించిన కలెక్టర్ నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి28)ః ఉపాధిహామీ పనుల కల్పనలో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం లభించిందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎ.శ్రీనివాస్ తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్‌ఆర్‌ఈజిఎస్)2023-24 ఆర్థిక సంవత్సరానికి వికారాబాద్ జిల్లాలో అత్యధిక కూలీలకు పని కల్పించుటలో, అత్యధిక కుటుంబాలకు 100 రోజులు పని కల్పించుటలో, అత్యధిక కుటుంబాలకు సగటు పనిదినాలు కల్పించుటలో, అత్యధిక సగటు వేతనం పొందుటలో మరియు కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించడంలో, సంయుక్తంగా రాష్ట్ర స్థాయిలో అత్యధిక పాయింట్స్ సంపాదించి వికారాబాద్ జిల్లా మొదటి స్థానంలో నిలిచించిందని తెలిపారు. ఇప్పటివరకు వికారాబాద్ జిల్లాలో ఉపాధి హామీ పథకం క్రింద కూలీలకు 114.83 కోట్ల రూలు మరియు మెటిరియల్ కు గాను 75.93 కోట్ల రూ,,లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఇందులో 799 సి.సి. రోడ్ల నిర్మాణ పనులు చేపట్టి 60.73 కోట్ల రూ,,లు ఖర్చుచేసినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రగతిని సాధించుటలో భాగస్వాములు అయినటువంటి ఉపాధి హామీ సిబ్బంది ,ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయితీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇ.సి.లు, ఏ.పి.ఒ.లు, ఎం.పి.డి.ఒలు మరియు డిఆర్‌డిఎ జిల్లా కార్యాలయ సిబ్బందికి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అభినందనలు తెలిపారు.

# ఆనంద హోమ్ బిల్డర్స్‌పై కొరడా...

● ప్రభుత్వ భూమి స్వాదీనం..
● హెచ్ఎమ్‌డిఎలో పర్మిషన్ ప్రాసెసింగ్‌లో ఉన్నాకూడా నిర్మాణాలు



ప్రభుత్వ భూములుగా చూపుతున్న అధికారులు..

మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 28)ః మణికొండ మున్సిపల్ పుప్పాలగూడలో నిర్మిస్తున్న 18ఎకరాల లో 18 టవర్లతో నిర్మాణం కోసం సన్నాహాలు మొదలు పెట్టారు. ఇక్కడే ఉన్న ప్రభుత్వ భూమి సర్వేనెంబర్లలో రెండు ఎకరాలను కబ్జా చేసినట్టు గుర్తించి నోటీసుల బోర్డు ఏర్పాటుచేసిన మండల్ సర్వేయర్ రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే చేసి గురువారం రోజు ఆనంద హోమ్‌లో ప్రభుత్వ స్థలం గుర్తించి బోర్డు ఏర్పాటుచేసి నోటీసులు జారీ చేశారు. గండిపేట మండల రెవెన్యూ శాఖ ఇన్స్‌పెక్టర్ విక్రమ్, డిప్యూటి సర్వేయర్ వెంకటేష్ మాట్లాడుతూ ఎవరైనా ఎంతటివారైనా ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు కబ్జాకు పాలుపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు అని కబ్జాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. కబ్జాకు పాల్పడిన రెండు ఎకరాలు పది గుట్టలు చుట్టూ ఉన్న రేకు షెడ్లు తొలగించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారుల మాట్లాడుతూ బఫర్‌జోన్‌లో తొమ్మిది మీటర్ల దూరంగా నిర్మాణం చేయాలని అందులో నిబంధనలు పాటించకుండా ఉన్న షెడ్లు తొలగిస్తామని, అలాగే పొల్యూషన్ బోర్డు వారి పర్మిషన్ తీసుకున్నారా లేదా అని పరిశీలిస్తామని అన్నారు.




ప్రభుత్వ భూమిలో షెడ్లు తొలగించిన దృశ్యం



# నాయకుల రోడ్డుషోలుంటే మేమెందుకు ఇబ్బంది పడాలి..?





శంషాబాద్, మేజర్ న్యూస్ (మార్చ్ 28) : ఈ మధ్యలో ఎలాంటి సందర్భాల్లోనైనా ప్రజాప్రతినిధుల నాయకుల యెక్క సభలు, సమావేశాలు, రోడ్డుశోలు జరుగుతు న్న సమాయాల్లో రోడ్లపై రహదారులపై తమ కాన్వాయిలను నిలిపి మాట్లాడడమనే ది సర్వసాదారణమైపోయింది. దీని వల్ల సుదూర ప్రాంతాల నుండి ప్రయాణం చేస్తున్న ప్రయానికులు గంటలు తరబడి స్థంబించి పోతున్న ట్రాఫిక్ నుండి తీవ్ర మైన ఇబ్బందులు ఎదుకుంటున్నారు. ఇది నాయకలు ప్రజాప్రతిని ధుల అధికారు లు కూడా గమనించాలి. నిన్న గురువారం శంషాబాద్ నుండి శాబాద్ వెళ్లే రోడ్డుపై ఒక రాజకీయ పార్టీవాళ్లు రోడ్డుషో నిర్వహిస్తుమ కాన్వయికి చెందిన వాహనాలు రోడ్డుపై బారులు తీరి ప్రజలతో మాట్లాడుతున్న సందర్బంలో ఆ రోడ్డుపై ట్రాపిక్ స్థంబించిప్రయానికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. వీళ్లకు రోడ్లపై మాట్లాడే అనుమతి ఎవరిచ్చారు ఎలా ఇచ్చారని ఎన్నికల సంఘంపై వాహన దారులు ప్రయానికులు మండిపడ్డారు. నాయకుల రోడ్డుషోలుంటే మేమెందకు ఇబ్బంది పడాలని ప్రజల మాట, ఏదిఏమైనా రహదారులపై ఎలాంటి రోడ్డుషోలు నిర్వమించకుండా ప్రభూ త్వం, ఎన్నికల సంఘం కనిమైన చర్యలు చేపటాలని ప్రజలు అంటున్నారు.

# 'స్పెల్ బీ' నైపుణ్య పోటీలు



జల్‌పల్లి, మేజర్‌న్యూస్ ( మార్చి 28): జల్‌పల్లి, హయత్‌నగర్ నారాయణ పాఠశాలలో విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్‘ స్పెల్ బీ’ పోటీలు నిర్వహించారు. నైపుణ్య పోటీలకు జల్‌పల్లి నారాయణ పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాలలో ప్రత్యేక ప్రతిభ కనభర్చారు. ప్రథమ స్థానంలో 6 వతరగతి విద్యార్థులు కుమారి అంజనశ్రీ,తస్లీమాలు నిలవగా ద్వితీయ స్థానంలో 9వ తరగతి విద్యార్థులు, తృతీయ స్థానంలో 7,8 వ తరగతి విద్యార్థులు నిలిచారు. విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్రబాబు, ఆర్.పి. శివరంజిని సీవో మనోహర్‌రెడ్డి, ఆర్ఎస్‌టి భోజిరెడ్డి, సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ రాజమోహన్, పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్, రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# వంద శాతం ఓటింగ్ నమోదయ్యేలా యువతకు అవగాహన కల్పించాలి

● స్వీప్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేయాలి ● కోర్ కమిటి మీటింగ్‌లో జిల్లా స్వీప్ నోడల్ అధికారి సాంబశివరావు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 28)ః పార్లమెంట్ ఎన్నికలలో మేడ్చల్ జిల్లాలోని యువత వంద శాతం ఓటు హక్కును వినియోగించుకునేలా స్వీప్ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి సాంబశివ రావు అన్నారు. గురువారం మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన కోర్ కమిటీ సమావేశంలో నోడల్ అధికారి సాంబశివరావు మాట్లాడుతూ... జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో స్వీప్ కార్యక్రమాలు చేపడతామని, దీనిని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఓటు హక్కు పై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. అలాగే, ఓటు ప్రాముఖ్యత తెలియజెప్పి ప్రజల్లో ఓటు హక్కు వినియోగం పై చైతన్యం తీసుకు రావాలన్నారు. జిల్లాలోని యువత వంద శాతం ఓటు హక్కును వినియోగించుకునే లా చూడాలన్నారు. జిల్లాలోని18సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి ఓటరుగా నమోదు చేసుకోవాలని, అలాగే, పోలింగ్ రోజూ కేంద్రానికి వెళ్లి తప్పనిసరిగా ఓటు వేసేలా క్యాంపస్ అంబాసిడర్లు అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యం చేసేలా ప్రభుత్వం, ప్రైవేట్ కాలేజీలకు క్యాంపస్ అంబాసిడర్లను నియమించాలన్నారు. డబ్బు, మద్యం, బహుమతుల ఎన్నికల వేళ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, నిష్పక్షపాతంగా అభ్యర్థులను ఎన్నుకున్నట్లైతే వారి నుంచి అభివృద్ధిని ఆశించవచ్చన్న విషయాన్ని యువ ఓటర్లకు తెలియజేయడం మన కనీస భాద్యత అని అన్నారు. సీ - విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయడం, ఆ ఫిర్యాదులను వంద నిమిషాలలో పరిష్కరించడం కమిషన్ అదేశమని అన్నారు. సోషల్ మీడియా ద్వారా కూడా ఓటు హక్కుపై అవగాహన కల్పించే విధంగా ప్రసారాలు చేయవచ్చన్నారు. ఇందులో, ఫ్లెక్సీలు, హోర్డింగ్స్ ఏర్పాటు, శానిటేషన్ ఆటోల ద్వారా ప్రచారం నిర్వహించవచ్చన్నారు. హై స్కూల్, కళాశాలల్లో సంకల్ప పత్రాలు పంపిణి చేయా లని, వాటిపై తల్లిదండ్రుల సంతకాలు సేకరించాలన్నారు. అదేవిధంగా, మెస్సేజ్ ల ద్వారా కూడా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. అర్హత గల ప్రతి ఒక్కరు ఓటర్ గుర్తింపు కార్డ్ పొందేలా, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు. పట్టణ ప్రాంతాలలో ఓటింగ్ శాతం పెరిగేలా ఈ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నా రు. ప్రతి కూడలి వద్ద ఓటు హక్కు గురించి ప్రజలకు తెలిసేలా కార్యక్రమాలు నిర్వహించా లన్నారు. ఓటు హక్కుదేశంలోని ప్రతి ఒక్కరికి సమానమేనని సాంబశివరావు పేర్కొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా స్వీప్ నోడల్ అధికారి సాంబశివరావు



ఈ కార్యక్రమంలో డి.డబ్ల్యూ.ఓ కృష్ణారెడ్డి, కోర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.